www.prajasakti.com
ప్రజాశక్తి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
5
శుక్రవారం 11 ఆగస్టు 2023



యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

నెల్లూరు :యుటిఎఫ్ 49 ఏళ్ల పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జెండాను రాష్ట్ర కార్యదర్శి ఎస్ నవకోటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి చలపతి శర్మ అధ్యక్షత వహించారు. 1974 ఆగస్టు 8వ తేదీ న యుటిఎఫ్ ఏర్పడిందన్నారు.యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ నవకోటేశ్వరరావు మాట్లాడుతూ 49 ఏళ్ళ కాలంలో యుటిఎఫ్ ఉద్యమాల ద్వారా ఉపాధ్యాయుల జీవితాల్లో అనేక మార్పులు తీసుకొచ్చిందన్నారు. విద్యా రంగ సమస్యలపై రాజీలేని పోరాటం సాగిస్తుందన్నారు. జిల్లా కోశాధికారి ఏ మురళీధరరావు, జిల్లా కార్యదర్శులు ఎన్ సురేంద్ర, సీనియర్ నాయకులు జీవి భాస్కర్ ,డి గోపాల్ ,ఇవి నారాయణ ఉన్నారు.

నీళ్లతో తంట.. అంటువ్యాధుల వెంట..!

సీజనల్ వ్యాధులు రాక ముందే. .జిల్లావ్యాపితంగా తాగునీటి కలుషితం కారణంగా పలు రకాల వ్యాధులు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. నెల్లూరు నగరంలో పైప్‌లైన్ లీకేజీ, మురుగునీరు, కలుషిత నీరు తాగడం వంటి ప్రధాన కారణంగా జిల్లా వ్యాపితంగా డయేరియా, కలరా, అమీబియాసిస్, టైఫాయిడ్, మలేరియా, కామెర్లు వంటి వ్యాధులు పెరుగుతున్నాయి. జిల్లాలో ఈ ఏడాది వర్షాలు అంతంతమాత్రంగా కనిపిస్తున్నాయి. అక్టోబర్, సెప్టెంబర్‌లలో భారీ వర్షాలు, వరదలు సర్వసాధారణం. ఈ ఏడాది వర్షాలు రాకముందే పాలకుల నిర్లక్ష్యం ప్రజలకు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. ఇటీవల నెల్లూరు నగరంలో భారీగా అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులతో రోగులు ఆస్పత్రి బాట పడుతున్నారు. ముందస్తు నివారణ చర్యలు తీసుకోకపోతే పరిస్థితి విషమించే ప్రమాదం కలిగే ఉంది..

- డయేరియా, కల్లకలక కలవరం
- ఆస్పత్రుల్లో పెరుగుతోన్న కేసులు
- వర్షాలు రాక ముందే ఇబ్బందులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వ నిర్లక్ష్యం, స్వయం శుభ్రత లేకపోవడంతో నెల్లూరు నగరంతోపాటు, జిల్లా వ్యాపితంగా అంటు వ్యాధులు పెరుగుతున్నాయి. సాధారణంగా వర్షా కాలంలో భారీగా గుంటల్లో నీరు చేరడం, డ్రైనేజీలో నీరు పొంగి పొర్లుతున్నాయి. దీంతో డ్రైనేజీలో నీరు చేరడం, పైప్‌లైన్లు పగిలిపోవడంతో మంచినీరు కలుషితం కావడం జరుగుతుంది. వర్షాకాలంలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. జిల్లాకు అక్టోబర్, సెప్టెంబర్‌లలో భారీ వర్షాలు, వరదలు సర్వ సాధారణం. ఈ కాలంలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్, విరోచనాలు, అమీబియాసిస్, హైపటైటిస్ చికన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయి. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ఈ కాలంలోనే అధికంగా కనిపిస్తాయి. మనకు ఇప్పటి వరకు సరైన వర్షాలు పడలేదు. ప్రస్తుతం పాలకుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా వ్యాపితంగా కలుషిత నీటి ద్వారా అనేక రకాల వ్యాధులు కనిపిస్తున్నాయి. నెల్లూరు నగరంలో పైప్‌లైన్ పగిలి మంచినీటి పైప్‌లో కలవడం ద్వారా ఈ నీటిని తాగిన అనేక మంది పలు రకాల వ్యాధుల బారినపడినట్లు తెలుస్తోంది. డయేరియా కారణంగా నగరంలోని అనేక ఆసుపత్రుల్లో వాంతులు, విరోచనాలు, కళ్లకలకతో జనం ఉన్నారు. పొగతోటలోని పలు ప్రయివేటు ఆసుపత్రుల్లో డయేరియా రోగులున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఒకరిద్దరు మృత్యువాత పడ్డారని సమాచారం. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో రూ.1130 కోట్లతో మంచినీటి పైప్‌లైన్లు, డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేశారు. 650 కిలో మీటర్ల పైప్‌లైన్ పూర్తి చేయడంతోపాటు, మినరల్

వాటర్ ప్లాంట్స్, ట్యాంకులు సిద్ధం య్యాయి.కేవలం 15 శాతం పనులు చేయకుండా వైసిపి ప్రభుత్వం అడ్డుపడడంతో ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తాగునీటి పరిస్థితి మారిపోయింది. మున్సిపాలిటీ కుళాయి నీళ్ల తాగడం 80 శాతం ప్రజలు మరిచిపోయారు. దీంతో ప్రయివేటు మినరల్ వాటర్ ప్లాంట్ భారీగా పెరిగిపోయాయి. మున్సిపాలిటీ వాటర్, కలుషితం కావడం, మురుగుగుంట వల్ల ప్రస్తుత పరిస్థితి నెలకొంది. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే రానున్న వర్షాకాలంలో మరింత విషమించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఆస్పత్రిలో పెరుగుతున్న కేసులు..!

నెల్లూరు నగరంలో కలుషిత నీటి కారణంగా డయేరియా, కళ్లకలక వ్యాధులు పెరుగుతు న్నాయి. మూడు రోజులుగా నెల్లూరు నగరంలోని పొగతోట ప్రయివేటు ఆసుపత్రులతోపాటు, గవర్నమెంట్ ఆసుపత్రుల్లో రోగులున్నారు. వాంతులు, విరోచ నాలతో వివిధ రకాల ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. నగరంలోని బివి నగర్, కోటమిట్ట, హిందూపురం (అల్లూరు మండలం) కిసాన్‌నగర్, ఎన్‌టిఆర్ నగర్, శాంతినగర్ (బుచ్చిరెడ్డిపాళెం) ఆర్‌టిసిబస్టాండ్ సెంటర్ (ముత్తుకూరు) వెంకటాచలం, మైపాడురోడ్డు, పెద్ద బజార్, పాటు జిల్లాలోని పలు గ్రామాల్లో వ్యాధులు ప్రబలుతు న్నాయి. కలుషిత ఆహారం, నీళ్ల తీసు కోవడం వల్లే ఈ వ్యాధుల బారినపడుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పంచాయతీ అధికారులు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించడం వల్ల ఈ వ్యాధుల నుంచి రక్షించబడతారని డాక్టర్లు చెబుతున్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ బి. రాజేశ్వరరావు పిపిసి సూపరింటెండెంట్

సీజనల్, అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, నెల్లూరు కార్పొరేషన్, పంచాయతీల్లో క్లోరినేషన్ చేయాలి, ట్యాంకులు శుభ్ర పరచడం తోపాటు, కాలువలు శుభ్రపరచుకోవాలి, బయట తిను బండారాలు తీసుకునే సమయంలో జాగ్రత్తలు పాటించాలి. పాస్ట్‌ఫుడ్, పానీపూరి, వంటి ప్రాంతాల్లో మంచి ఆహారం, నీళ్ల తీసుకోవాలి, నీటి ద్వార వచ్చే వ్యాధులతోపాటు, దోమల ద్వారా వ్యాధులు వస్తాయి. వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహ రించాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు, ప్రభుత్వం నుంచి అందాల్సిన సౌకర్యాలను పెంచు కోవాలి, అప్పుడే సీజనల్, అంటువ్యాధుల నుంచి కాస్త ఉపశమనం కలుగుతుంది.

లక్ష్యసాధనపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనపై ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్ సమావేశంలో మాట్లాడారు. జిల్లాల్లో జరుగుచున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఫ్యామిలీ పీజీషియన్ విధానం అమలు, సుస్థిర అభివద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ లక్ష్య సాధన తదితర అంశాలపై చర్చించారు.తిక్కన ప్రాంగణం నుండి కలెక్టర్ యం. హరి నారాయణన్, జడ్పి సీఈఓ చిరంజీవి, డిపిఒ సుస్మిత రెడ్డి, డ్వామా పిడి వెంకట్రావు, డీఈఓ గంగా భవాని, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, డిఎం అండ్ హెచ్ఓ పెంచలయ్య, డిసిహెచ్ ఎస్ రమేష్ నాథ్, ఐసిడిఎస్ పిడి హేన సుజన, సిపిఒ రాజు, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యుఎస్ ఎస్ఈ లు అశోక్ కుమార్, రంగవరప్రసాద్ ఉన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-ఉలవపాడు :గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు గురువారం మండలంలోని పెద్దపట్టుపు పాలెం గ్రామ సచివాలయం పరిధిలో కార్యక్రమం నిర్వహించారు. ి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపిడిఒ చంచమ్మ, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిపి వా యల మస్తానమ్మ ,జడ్పిటిసి అరుణ, ఎంపీటీసీ అరుణమ్మ, సర్పంచి ఆవుల జయరాం, వైసిపి నాయకులు రామాలసింగారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

రెవెన్యూ వ్యవస్థలో అనేక సంస్కరణలు

దేశానికి ఆదర్శంగా భూముల రీసర్వే - మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలోనే రెవెన్యూ వ్యవస్థలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని రెవెన్యూ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని అనేక కార్యక్రమాలు రెవెన్యూ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే సుమారు 100 ఏళ్లకు పైగా అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూముల సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సాగులోని భూమికి సాగుదారున్ని యజమానిని చేసిన కార్యక్రమాన్ని అధికారికంగా చేపట్టామని తెలిపారు. భూమిని ప్రజల వద్దకు చేర్చాలని ఆ భూమి వల్ల వారి స్థితిగతులు మారాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాల వలన ఇవాళ పేదలు, రైతుల గౌరవం పెరిగిందన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దష్టి : విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకు నియోజవర్గంలో రెవెన్యూ సమస్యలు పరిష్కారం పై ప్రత్యేక దష్టి పెట్టామన్నారు. విఆర్ఒలు, వాలంటీర్లతో రెవెన్యూ సమస్యలపై ఇంటింటికి సర్వే చేపట్టామన్నారు. ఆ

మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

సర్వేలో వెలుగు చూసిన రెవెన్యూ సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు చేపడు తున్నా మన్నారు. పట్టణంలో జరిగిన రెవెన్యూ సదస్సులో చుక్కల భూములపై హక్కులు కల్పిస్తూ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అమలు చేసే శాఖ నుంచి ప్రజలకు రైతులకు మేలు చేసే శాఖగా రెవెన్యూ శాఖ గుర్తింపు పొందిందన్నారు. నెవూ పరిశీలకులు గురు మోహన్, ఉదయగిరి ఇన్‌ఛార్జి వైఎస్ రాజగోపాల్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్, మాజీ జెడ్‌పి ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి , మున్సిపల్ ఛైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ , ఆర్‌డిఒ కరుణ కుమారి, ఎంపీపీ కేత వేణు గోపాల్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, కౌన్సిలర్లు, వైసిపి నేతలు తహశీల్దార్లు పాల్గొన్నారు.

సమగ్ర ఓటరు జాబితాకు సహకరించాలి

నెల్లూరు :సమగ్ర ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. నగర పాలక సంస్థ పరిధిలోని ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ లెవెల్ అధికారులకు సహకరించాలని కమిషనర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. స్థానిక కార్పొరేషన్ లోని కమిషనర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై కమిషనర్ గురువారం సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ గత నెల 21 నుండి బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ప్రస్తుతం వున్న ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నారని, అన్ని పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు వారికి సంపూర్ణంగా సహకరించినట్లయితే ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించగలమన్నారు. కాంగ్రెస్ ప్రతినిధి , ఏ.ఈ.ఆర్.ఓ.లు నిర్మాలనంద బాబా, శ్రీనివాసులు, దేవీ కుమారి ఉన్నారు.

కొత్త వెల్లంటిలో 'మహాశక్తి'

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తవెల్లంటి గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివద్ధి, సంక్షేమం జరుగుతాయన్నారు. " నేను ఏ కార్యక్రమం చేపట్టినా మహిళల ఆశీస్సులు తీసుకొని, ఆ కార్యక్రమాన్ని పారంభించటం నాకు అలవాటు తెలిపారు. మీ ఆశీ ర్వాదం కోసం కొత్తవెల్లంటి గ్రామానికి వచ్చా. మళ్లీ 2024లో నన్ను శాసనసభ్యుడిగా ఆశీర్వదించండి." అని ఎంఎల్ఎ అన్నారు. తాను కష్టాల్లో ఉన్నవేళ అండగా నిలబడి, ఇంత పెద్దఎత్తున కొత్తవెల్లంటి మహిళలు వచ్చి ఆశీర్వదిం చినదానికి ధన్యవాదాలు తెలుపుతున్నన్నారు.. బెలూన్ శ్రీనివాసులు రెడ్డి, జనపాల వెంకట రమణా రెడ్డి, కైపు ఆదిత్య రెడ్డి, కట్టా ధర్మయ్య, అమవరపు వెంకటేశ్వర్లు, పిడుగు క్రాంతి, శివకుమార్ రెడ్డి, పేరం శ్రీనివాసులు రెడ్డి, చేకూరు శ్రీనివాసులు, మన్నవరపు కాలయ్య, మన్నవరపు అనంతయ్య, కొప్పాల వెంకట సుబ్బయ్య, రామ్ మోహన్ రెడ్డి, పెంచలయ్య, బిజ్జం పుల్లారెడ్డి, ములుముడి కిష్టయ్య, మారం కష్ణా రెడ్డి పాల్గొన్నారు.

కొత్త వెల్లంటిలో మహాశక్తిలో ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

టిడిపిలోకి భారీగా చేరికలు

నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 19 డివిజన్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి, ఆ పార్టీ సీనియర్ నేత కాయల మధు ఆ పార్టీకి రాజీనామా చేసి, సుమారు 300 మందితో టిడిపిలో చేరారు. గురువారం టిడిపి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో టిడిపి చేరారు. రూరల్ ఎంఎల్ఎ ఆయనకు పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారికి తగు ప్రాధాన్యత ఇస్తామని, టిడిపి వైపు ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారన్నారు. ప్రతి కార్యకర్త ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామ న్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరికి మనవి చేస్తున్నా వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేసి, నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు..టిడిపిని మరింత బలోపేతం చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కషి చేస్తామని కాయల మధు అన్నారు.

కలెక్టర్‌కు ఆహ్వానం

ప్రజాశక్తి-నెల్లూరు :ఈ నెల 21, 22 వ తేదీలలో విజయవాడలో జరగబోయే ఏపి ఎన్జీవో సంఘం 21 వ రాష్ట్ర మహాసభలకు హాజరు కావాలంటూ కలెక్టర్ ఎం. హరి నారాయణన్‌ను ఎన్‌జిఒ సంఘం జిల్లా బృందం ఆహ్వానించింది. గురువారం కలెక్టర్‌ను ఎన్‌జిఒ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు, నాయుడు వెంకటస్వామి బృందం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కలెక్టర్ పై మహాసభలకు రావడానికి సానుకూలంగా స్పందించినట్లు ఎన్‌జిఒ సంఘం నాయకులు పేర్కొన్నారు. జిల్లా కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు నందిమండలం.ఆంజనేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శులు లక్కాకుల. పెంచలయ్య, ఈదురు. విజయకుమార్, జిల్లా మహిళా విభాగం ఛైర్ పర్సన్ ఉదయగిరి. చిన్నమ్మ,నెల్లూరు నగర అధ్యక్షులు, చిలకా.రామకష్ణారెడ్డి, నగర కోశాధికారి కె.వీ.సురేష్ ఉన్నారు.

నేటి నుంచి అంకమ్మ తిరునాళ్ల

గుడ్లూరు : గుడ్లూరులోని మిట్టపాలెంలో అంకమ్మ తల్లి దేవాలయం లో మూడు రోజులపాటు వైభవంగా తిరునాళ్ళ జరిపేందుకు నిర్ణయించినట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఆలయ ఆవరణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

నామినేషన్ల స్వీకరణ

ప్రజాశక్తి-ఉలవపాడు : త్వరలో జరగనున్న ఉప ఎన్నికల్లో భాగంగా ఉలవపాడు మండలం ఆత్మకూరు గ్రామపంచాయతీ ఐదవ వార్డుకు మంగళవారం నాడు నామినేషన్ ఎన్నికల అధికారి రమణయ్యకు అందజేశారు .ఆత్మకూరు గ్రామానికి చెందిన చిరుతోటి కోటేశ్వరరావు అభ్యర్థిగా టిడిపి మద్దతుగా నామినేషన్ అందజేశారు. సర్పంచి నాళం గోవిందమ్మ, మాజీ సర్పంచి అమరనేని రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లం కష్ణమోహన్, లక్ష్మీనారాయణ, పరమేశ్వరరావు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

తోటపల్లిగూడూరు :మాదక ద్రవ్యాలకుబానిసలు కావొద్దని సెబ్ (స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో) సిఐ బాలకష్ణ విద్యార్థులకు సూచించారు. గురువారం మండలంలోని చిన్నచెరుకూరు హైస్కూల్లో మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సిఐ బాలకష్ణ మాట్లాడారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచిపంచారు.

దళితవాడల్లో సమస్యల పరిష్కారంపై

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

నగర నియోజకవర్గ పరిధిలోని దళితవాడల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు విమర్శించారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా పోరు యాత్ర గురువారం 11వ డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతం , మూడు జెండాల సెంటర్‌లో ప్రారంభించారు. ఈ ప్రజా పోరు యాత్ర 5వ రోజు 11వ డివిజన్‌లోని చెరుకు తోట, పల్లిపాలెం, రాయపు పాలెం, సరస్వతి నగర్ మీదుగా 13,14 డివిజన్ల పరిధిలోని వేపదొరువు, గౌడ హాస్టల్ సెంటర్, ఏసీ నగర్ మీదుగా బాలాజీ నగర్ వరకు కొనసాగింది. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజాపోరు యాత్రలో భాగంగా డివిజన్లలోని అనేక దళిత వాడలను సందర్శించిన సమయంలో ఆ ప్రాంతంలోని ప్రజలు తమ దృష్టికి అనేక సమస్యలు తీసుకొచ్చారన్నారు. ఇటీవల రాజీవ్ గాంధీ కాలనీలో ఒకరు, కుసుమ హరిజనవాడలో ఇద్దరు ఈ నెలలో వాంతులు, విరేచనాలతో మరణించారన్నారు. డ్రెయినేజీ సైడు కాలువలలో మంచినీటి కొళాయి పైపు లైన్లు ఉండడం చేత మంచి నీటి సరఫరాలో మురుగునీరు కలుషితమవుతుందన్నారు. ఆ నీరు తాగడం వల్ల అతిసారతో ఆ ప్రాంతంలో 60 కుటుంబాలు ఆసుపత్రి పాలయ్యాయన్నారు. పదో డివిజన్ పరిధిలోని రామ్ నగర్ లో ఇదే రకమైన పరిస్థితి ఉన్నదన్నారు.ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు

కల్వర్టు వద్ద పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

దుర్వినియోగ అవుతున్నాయన్నారు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన అతిసార నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు, పి. సూర్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ,కత్తి పద్మ, పి.వేణు, మూలం ప్రసాద్, శాఖా కార్యదర్శులు టి. నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, నగర అధ్యక్షురాలు ఎన్.వి. సుబ్బమ్మ స్థానిక నాయకులు శ్రీమన్నారాయణ, పెంచలయ్య, మల్లికార్జున,కత్తి చిన్న, బాబు, శ్రీనివాసులు ఉన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోరుతూ

16న కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి

సిపిఎం రూరల్ కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్లలో ప్రజా సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కారించాలని కోరుతూ సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన కార్పొరేషన్ కార్యాలయ ముట్టడి నిర్వహిస్తామని సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య తెలిపారు. గురువారం వేదాయ పాళెంలోని రూరల్ సిపిఎం కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2 వ తేది నుంచి 7వ తేది వరకు సిపిఎం రూరల్ కమిటీ ప్రజా పోరు యాత్ర పేరుతో 26 డివిజన్లలో పర్యటించిందన్నారు. అనేక డివిజన్లలో స్థానిక, మౌళిక సమస్యలున్నట్లు స్థానిక ప్రజలు సిపిఎం నాయకుల దృష్టికి తీసు కొచ్చారన్నారు. ఈ సమస్యలన్నింటిని పరిశీలించి పరిష్కరించాలని ఆయా డివిజన్ల పరిధిలోని సచివాలయాల ఎదుట ఈ నెల 15వ తేదీ వరకు ధర్నాలు చేపట్టి వినతి పత్రం అందజేస్తామన్నారు. రూరల్ నియోజ కవర్గంలోని 26 డివిజన్లలో అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. తొలగించిన పింఛన్లు, సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగిం చాలన్నారు. పెంచిన విద్యుత్తు ఛార్జీలు తక్షణమే రద్దు



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం రూరల్ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్ మాట్లాడుతూ కెవిఆర్ పెట్రోల్ బంకు ప్రాంతం నుంచి అయ్యప్పగుడి సెంటర్ వరకు జాతీయ రహదారికి మరమ్మత్తులు చేయాలన్నారు. డ్రైనేజీ కాలువలను నిర్మించాలని, దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి వారం క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలన్నారు. రూరల్ సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కొండా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

శరవేగంగా పోర్టు పనులు

-డిసెంబర్ నాటికి రామాయపట్నంకు తొలి నౌక

-ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు :డిసెంబర్ నాటికి రామాయపట్నం పోర్టులోకి మొదటి షిప్‌ను తీసుకు వచ్చేవిదంగా నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయని అధికారులు తెలిపారు. రామాయ పట్నం పోర్టు నిర్మాణానికి సిఎం జగన్మోహన్ రెడ్డి అంది స్తున్న సహకారం ఎనలేనిదని ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం విలేకర్ల బృందం పోర్టును సందర్శించింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మహీధర్ రెడ్డి మాట్లాడారు. సముద్రతీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసు కోవాలని, తద్వారా ఆ ప్రాంత యువకులకు సమున్నత ఉద్యోగ అవకాశాలు మెండుగా కల్పించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రామా యపట్నం పోర్టుకు శ్రీకారం చుట్టారన్నారు. రూ.3,736 కోట్ల ఖర్చుతో నాలుగు బెర్తలతో రామాయపట్నం పోర్టును నవయుగ, అరబిందో కంపెనీలు నిర్మిస్తున్నాయన్నారు. డిసెంబర్ 23 నాటికి మొదటి బెర్త్ పూర్తి అవుతుందన్నారు. రామాయపట్నం పోర్టు సాకారానికి సహకరిం చినటువంటి నాలుగు గ్రామాల ప్రజలకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే 50.శాతం డ్రెడ్జింగ్ పనులు పూర్తయ్యా యన్నారు. రామాయపట్నం పోర్టు చైనా జపాన్ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేయబడుతుందన్నారు. పోర్టు నిర్మాణానికి సంబంధించిన టెక్నో క్రాట్స్ ,పాత్రికేయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి



రెస్టారెంట్‌లో తనిఖీలు

ప్రజాశక్తి - కందుకూరు : కందుకూరు సూర్యబార్ అండ్ రెస్టారెంట్ లో ఎక్సైజ్ స్క్వాడ్ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఎక్సైజ్ జిల్లా సూపరిండెంట్ కు ఫిర్యాదు అందడంతో అయన ఆదేశాల మేరకు సిఐ రామారావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సూర్యబార్ అండ్ రెస్టారెంట్ లో కల్తీ మద్యంతోపాటు ఇతర రాష్ట్ర మద్యం తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, అందుకే తనిఖీలు నిర్వహించినట్లు సిఐ రామారావు తెలిపారు. గతంలో కొన్నిసార్లు ఫిర్యాదులు వచ్చిన సందర్భంలో తాము ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. కాగా బిజెపి నాయకుడు తోగంటి శ్రీనివాసరావు బినామీ పేర్లతో ఫిర్యాదులు చేసి బారు యజమానులను బెదిరిస్తున్నట్లు తెలిసింది. పలుమార్లు బారుపై ఫిర్యాదులు ఎందుకు చేస్తున్నాడని బార్ యజమాని పిడికిటి వెంకటేశ్వర్లుని అడగగా బిజెపి నాయకుడుగా చెప్పుకునే తోగంటి శ్రీనివాసరావుతో తమకు ఆర్థిక లావాదేవీల వి షయంలో కోర్టు కేసులు నడుస్తున్నాయని, ఆ కేసుల నేపథ్యంలోనే తమను బెదిరించడానికి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. గతంలో ఫుడ్ విషయంలో ఫిర్యాదు చేశారన్నారు. నేరుగా ఆ వ్యక్తి ఫిర్యాదు చేయకపోయినప్పటికీ బినామీ పేర్లతో పదేపదే ఫిర్యాదులు చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలోనే అధికారులు తనిఖీలు చేశారన్నారు. తాము చట్టం ప్రకారం వ్యాపారం చేస్తామని, అక్రమ పద్ధతులు అవలంభించబోమని వెంకటేశ్వర్లు చెప్పారు.

తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

స్వర్ణాల చెరువు అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు "రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్" కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోని స్వర్ణాల చెరువు అభివద్ధి ప్రతి పాదనలను రూపొందించాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను సూచించారు. స్థానిక స్వర్ణాల చెరువు నెక్లెస్ రోడ్ తీర ప్రాంతంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పర్యటించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ సంజయ్, ఈ.ఈ చంద్రయ్య, డి.ఈ.ఈ. ప్రసాద్,ఏ.ఈ లు, ఇరిగేషన్ ఏ.ఈ. శ్రీకాంత్ పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే నెల్లూరు అభివృద్ధి

- మాజీ మంత్రి పొంగూరు నారాయణ

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు నగరం 40వ డివిజన్ మూలాపేట తదితర ప్రాంతాల్లో మహాశక్తి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పొంగూరు నారాయణ, ఆయన సతీమణి పొంగూరు రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, మహిళలు వారికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టనున్న పథకాలు వివరిస్తూ...వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా నిలబడాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబునాయుడు మహాశక్తి కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టనున్నారు. మూలాపేటలోని కోనేరు టిడిపి హయాంలోనే అభివద్ధి చేశామని చెప్పారు. 2024లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూలాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి పి నారాయణ

'సోమిరెడ్డి'పై వైసిపి విమర్శలు

పొదలకూరు : క్రీస్తు శేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన రచ్చ బండను మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాపీ కొట్టి, సర్వేపల్లి నియోజ కవర్గంలో అమలు చేస్తునాడని పొదలకూరు మండలం నావూరుపల్లి చెందిన వైసిపి నాయకులు చొప్ప రమేష్ ఆరోపించారు. పొదలకూరు ఆర్అండ్‌బి విశ్రాంతి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రచ్చబండ పేరుతో బుధవారం నావూరుపల్లి ఎస్సీ కాలనీకి వచ్చిన సోమిరెడ్డి తన పని తాను చేసుకోకుండా ,రచ్చ మీద కూర్చున్న వారికి కండువాలు వేసి వాళ్లని ఇబ్బంది పెట్టారన్నారు. సోమిరెడ్డి వస్తే మంట పెట్టకుండా వెళ్లడని, తమ నాయ కుడు ,మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అంటుంటారని, అదేంటో ఇప్పుడు అర్థమైం దన్నారు. పొదలకూరు ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి సోమిరెడ్డి దొడ్డిదారిన మంత్రి అయ్యారని, రాజకీయాల్లో హుందాగా ఉండాలన్నారు.

నులిపురుగుల నివారణకు చర్యలు

నెల్లూరు :నులిపురుగుల వ్యాప్తి ప్రాణాంతకమైన భారంగా మారిన దేశాల్లో మనదేశం కూడా ఉందన్న విషయాన్ని డబ్ల్యుహెచ్ఒ ఇప్పటికే ప్రకటించిందని కమిషనర్ వికాస్ మర్మత్ అన్నారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పొదలకూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో కమిషనర్ పాల్గొన్నారు. విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. డిఎంహెచ్ఒ పెంచల య్య, డిప్యూటీ డి.ఈ.ఓ, హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. బుజబుజ నెల్లూరులోని శేష ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి) ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కెనరా బ్యాంక్ మేనేజర్ ప్రదీప్ కుమార్ పాల్గొని మాట్లాడారు.



ఉలవపాడు : నులిపురుగు దినోత్సవం ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో కళాశాలల్లో నిర్వహించారు. పెద్దపట్టపాలెం పాఠశాలలో ఎంపీడీవో చెంచమ్మ, ఉలవపాడు పరిధిలో శాంతినికేతన్ పాఠశాల, శ్రీ సాయి ఉన్నత పాఠశాల ,సెయింట్ జోసెఫ్ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రావు నులిపురుగుల మందులను మింగించారు. ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు

తోటపల్లిగూడూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్‌బాషా ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ దినోత్సవం జరిగింది.సర్పంచ్ సరళ కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

బస్సు,లారీ ఢీ- ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి- బుచ్చిరెడ్డిపాలెం: మండలం మఠం కాలనీ ముంబై జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు దుర్మరణం చెందారు.పోలీసుల సమాచారం మేరకు.. బుచ్చి నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ కి మహ్మారం. 04 హెచ్ వై. 2893 చెందిన లారీ, నెల్లూరు నుంచి బుచ్చిరెడ్డిపాలెంకి వస్తున్న రాజేశ్వరి ట్రావెల్స్ బస్సుఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవరు, లారీ డ్రైవర్ మృతిచెందారు. బస్సు క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. రాజేశ్వరి ట్రావెల్స్ స్లీపర్ బస్సు మఠం కాలనీ దగ్గరికి వచ్చేసరికి బస్సు ముందు టైరు పగిలిపోవడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ బస్సు డ్రైవర్ మతి చెందారు. బస్ డ్రైవరు బుచ్చిరెడ్డిపాలెం మండలం యలమంచిపాడు గ్రామానికి చెందిన చాంద్ బాషాగా గుర్తించారు. ఇరుకున్న ఇద్దరు డ్రైవర్ల మతదేహాన్ని వెలికి తీశారు.సంఘటన స్థలానికి చేరుకున్న బుచ్చిరెడ్డి పాలెం ఎస్ఐ వీర ప్రతాప్, సిబ్బంది ట్రాఫిక్ అంతరాయం కలగకుండా క్రైన్ సహాయంతో ప్రమాదం గురైన వాహనాలని పక్కకు జరిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జీతాలు చెల్లించండి మహాప్రభో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు కలిసి దాదాపు 30 మంది ఉద్యోగులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జొన్నవాడ ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులకు గత ఐదు నెలల నుంచి జీతాలు అందలేదని, దీనిపై అధికారులు స్పందించాలనే ధర్నా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. దీనిపై ఎల్డిసి అధికారులనీ అడగగా టెక్నికల్ ప్రాబ్లం ఉందని, మీరు నెల్లూరులోని ఏటిఓను కలిసి ఫిర్యాదు చేయమని సూచిస్తున్నారన్నారు. ఐదు నెలల నుంచి జీతాలు రాకపోవడం వలన మా పరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయని, కష్టం చేసి వేతనాన్ని అందుకోకతె పోవడంతో కుటుంబ పోషణ భారంగా ఉందని తెలిపారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి మా జీతాలు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో ఆరోగ్య మేరీ, కె.సుబ్బమ్మ, విజయ లక్ష్మి, నాగభూషణం, శివకుమార్, ఎల్టి యాసిన్, అంకమ్మ, వసంతమ్మ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న దృశ్యం

ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ప్రతి ఒక్కరూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను చేపట్టి ఆదాయం పొందాలని ఫుడ్ ప్రాసెసింగ్ సిఇఒ ఏపీ శ్రీనివాసులు పేర్కొన్నారు గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై ఆసక్తి కలిగిన లబ్ధిదారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ సిఇఒ ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు వారికి శిక్షణ కార్యక్రమాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించినటు వంటి యూనిట్లను చేపట్టి ఆదాయం పొందాలన్నారు. ఆహార ఉత్పత్తులు తయారు చేయాలని అందుకు సంబంధించిన అనేక డెమోల ద్వారా వివరించారు. మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు, వి.అంకయ్యలు పాల్గొని మాట్లాడారు.మహిళలు చేపట్టిన కార్యక్రమం ఏదైనా విజయవంతం అవుతుందన్నారు. ఉత్పత్తి రంగంలో కూడా మహిళలు పాల్గొని మంచి ఆహార ఉత్పత్తులు తయారు చేయాలని తెలియపరిచారు. కార్యక్రమంలో డిఆర్‌పి వెంకట్, సిఒ మాధవి, ఆర్పీలు ఆసక్తి కలిగిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-సీతారామపురం: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలో ఆయన విస్తతంగా పర్యటించారు. తొలుత ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో సమావేశమై ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రతి ఉపాధి కూలికి పని కల్పించి గరిష్ట కూలి అందేలా చూడాలన్నారు. కూలీల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండలంలో పలుచోట్ల నిర్మిస్తున్న జగనన్న ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం డ్వాక్రా మహిళల తో స్థానిక స్త్రీ శక్తి భవనంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళలను అన్ని రంగాలలో ముందు ఉంచాలని ప్రతి లబ్ధిని మొదటగా మహిళలకు అందించే విధంగా చేస్తున్నారన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ సీతారామపురం ఎంపిటిసి పిసి అల్లూరు రాజు, ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు, ఇఒపిఆర్‌డి భార్గవి, డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం బి. డబ్ల్యు సుధాకర్ రావు, ఎన్ఆర్ఇజిఎస్ ఏపీఓ సుభాషిణి, మండల కో ఆప్షన్ సభ్యులు హైదరవలీ, తదితరులు పాల్గొన్నారు.

సభ్యులకు శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసి) ప్రాంగణంలో మండలంలోని గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సభ్యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డిఆర్‌సి సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ జి లక్ష్మీ మాధవి ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ముఖ్యంగా వరి సాగు పద్ధతులు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు విఎఎలు , ఎంపీఈఓలు, ఏఈఓ కష్ణవేణి, ఏఏబి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

త్యాగమూర్తులను స్మరించుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని శకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ఆజాదీకా అమత్ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న నా భూమి నా దేశం ఎంతో ఘనమైన చరిత్ర కలదన్నారు గురువారం శకునాలపల్లి సచివాలయంలో .ఆజాదీకా అమత్ మహోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలితంగా 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతావని ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి కరిముల్లా, అటవీ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉదయగిరి: గంధమహోత్సవ వాల్‌పోస్టర్‌ను టస్ట్ అధినేత దగ్గుమాటి కావ్య కష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం రూ.లక్ష విరాళం అందజేశారు. బస్టాండ్ సెంటర్లోని హజరత్ ఖ్వాజాషా సయ్యద్ అబ్దుల్ ఖాదర్బన్ సాహెబ్ బాదరీ ఔలియా వారి 218వ గంధ మహోత్సవం ఈనెల 15న జరుగనుంది. ఆయనకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు..

రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-కావలి: పురపాలక సంఘ ఉన్నత పాఠశాల, పాతవూరులో 100 మంది ఎన్‌సిసి విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కావలి వారిచేగురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్.పద్మతులసి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన రక్త గ్రూపును తెలుసుకోవడం ఎంతో అవసరమని తెలియజేస్తూ ఉచితంగా రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించామన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కావలి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలకా మధుసూధన్, ఎన్.సి.సి అధికారి షేక్. మస్తాన్‌వల్లి, ల్యాబ్ టెక్నిషియన్స్ పద్మావతి, శేషమ్మ, ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.



పరీక్షిస్తున్న డాక్టర్

బీమా ఏజెంట్ల ధర్నా

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ఎల్‌ఐసి బ్రాంచ్ ఏజెంటు గురువారం ధర్నా చేశారు. ఎల్‌ఐసి పాలసీలపై అన్ని రకాల జిఎస్‌టిలు తీసివేయలనీ, ఏజెన్సీకి చట్టబద్ధత కావాలని, పెండింగు నమస్యలు పరిష్కరించాలని కోరారు. నెల్లూరు డివిజన్ అధ్యక్షుడు బెజవాడ శివయ్య మాట్లాడుతూ యల్ ఐ సి ని కాపాడి ఏజెంట్లను రక్షించాలనే నినాదంతో ముందుకు సాగుతున్నామన్నారు. తమది సిఐటియు అనుబంధ సంఘమని తెలిపారు. నాయకులు వరప్రసాద్, మధు,సుబ్బారావు ,పిచ్చయ్య, మల్లికార్జున రెడ్డి, శింగయ్య, రాజేశ్వరాచారి, సురేంద్ర, రమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ దినోత్సవం

ఆత్మకూరులో

కావలిలో

కావలి రూరల్‌లో

సంగంలో

వరికుంటపాడులో

బిట్రగుంటలో


ఉదయగిరిలో

ప్రజాశక్తి-కావలి రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం తుమ్మలపెంట పిహెచ్ సి వైద్యులు ఎ.అనిల్ కుమార్, పి. సిమా దీప్తి,ఆధ్వర్యంలో గురువారం తుమ్మలపెంట పరిధిలోని ప్రభుత్వ స్కూల్స్, ప్రైవేటు స్కూల్స్, కాలేజీలు, అంగన్‌వాడీ సెంటర్‌లో 6169 మంది పిల్లలకు ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల మధ్య వయసుగల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పిల్లల చేత నమిలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పరిధిలోని ప్రైయివేటు, ప్రభుత్వ స్కూల్ ఉపాధ్యాయులు అంగన్‌వాడీ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండల పరిధిలోని పాఠశాల విద్యార్థులతో పాటు అంగనవాడీ కేంద్రాల సైతం గురు వారం నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వేంపాడు లో వైద్యాధికారులు డాక్టర్ ఆయేషా, కరిష్మా వేంపాడు అంగన్వాడి కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ ఆయేష మాట్లాడారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ సుశీలమ్మ, సూపర్వైజర్ అగ్బర్ బాషా, ఎఎన్ఎం జానకి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యవంతంగా ఉండవచ్చని మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు, వైద్యాధికారిణి శివకల్పన పేర్కొన్నారు. గురువారం. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో హెచ్ డబ్ల్యు పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారిచే మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కార్యక్రమంలో హెచ్ఎం బాలకేశవులు, హెచ్ వెంకటసుబ్బయ్య, షబ్బీర్ ఖలీమ్, రామకష్ణ, సూపర్వైజర్లు చెన్నయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం:: మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో వైద్యాధికారి శ్రీనివాసులు రెడ్డి జాతీయ నులి పురుగుల నివారణ దినోత్స వాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ లు జానకీ రామ్, మల్లయ్యలు పాల్గొని విద్యార్థులకు నులి పురుగుల నివారణ దినోత్సవం పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుమతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: డాక్టర్,రామ్,సెంటర్,విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి రాజీవ్ నగర్ పి.హెచ్.సిలో గురువారం వైద్య శిబిరం జరిగింది. డాక్టర్ మేఘనాథచౌదరి మాట్లాడుతూ 1 నుంచి 19ఏళ్లలోపు పిల్ల లంద రికీ నులిపురుగులను నిర్మూలిం చేందుకు కార్యక్రమం చేపట్టామ న్నారు. గురు వారం అన్నిపాఠశాలలు, అంగన వాడీలలో ఆల్బెండజోల్ టాబ్లెట్స్ మింగిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ఎం.మాల కొండారెడ్డి, సునీత, ఎఎన్ఎంలు, ఆశాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కప్పరాళ్ల తిప్ప గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా పాఠశాలలోని సుమారు 450 మంది విద్యార్థినిలకు నులిపురుగు మందు బిళ్లలను డిఎంహెచ్ఒ డాక్టర్ పి బ్రిజిత ,నెల్లూరు డి ,టి ,సి, ఓ ఎయిడ్స్ అండ్ లెపర్ సి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి పాల్గొని పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కార్యక్రమంలో కోరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సీమ తప్సం, సూపర్వైజర్ తబిత ,ఏఎన్ఎం మంగమ్మ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ,ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని వైద్యాధికారిని డాక్టర్ కల్పన గురువారం నిర్వహించారు. 1 నుంచి 19 సంవత్సరాలు పిల్లలకు ఆల్బెండ్ జోల్ మాత్రలు ఇచ్చామ న్నారు. ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఆగస్టు 5వ తేదీన అన్ని పాఠశాలల హెడ్మాస్టర్లకు ఈ మాత్ర లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యం మండల విస్తరణ అధికారి జావిద్ హెల్త్ అసిస్టెంట్ ఓబయ్య, ప్రిన్సిపల్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: జాతీయ నులి పురుగుల దినోత్సవంలో భాగంగా మండలంలోని మహిమలూరు డాక్టర్‌రాకేష్, అనూష కుమారిల ఆధ్వర్యంలో కరటంపాడు హైస్కూల్లో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం లోని 50 స్కూల్స్ లో 2303 మంది పిల్లలకు గానూ 2134 మందికి, అంగన్వాడీ సెంటర్స్ లో 1496 మంది పిల్లలకు గానూ 1374 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేసి 92.3శాతం సాధించారు. కార్యక్రమంలో మల్లెం కొండయ్య, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

పలుచోట్ల 'నాభూమి నాదేశం'

బిట్రగుంటలో

బుచ్చిరెడ్డిపాలెంలో

మర్రిపాడులో

ఉదయగిరిలో

అల్లూరులో

ప్రజాశక్తి-ఉదయగిరి: స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ఆజాదీకా అమత్ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న నా భూమి నా దేశం కార్యక్రమం ఎంతో మహోన్నతమైనదని జిల్లా కో ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ అన్నారు. ఉదయగిరి లో ఆజాదీకా అమత్ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. మాజీ సైనిక ఉద్యోగిను ఘనంగా సత్కరించారు. అనంతరం మొక్కను నాటి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు సర్పంచ్ సామ్రాజ్యం జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ యజ్ఞానీ, ఎంపీటీసీ లు గొల్లపల్లి తిరుపతయ్య, పెద్ద మస్తానీ, మండల కో ఆప్షన్ సుభాని, ఏపీఓ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట: అల్లూరు మండలం లోని రామకష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో గురువారం నా భూమి,నా దేశం కార్యక్రమాన్ని ఎంపీడీఓ శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో మొక్కలు నాటి విద్యార్థులు ప్రతిజ్ఞ చేసి ,వీర సైనికులకు వందనం చేశారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నులు పురుగు నివారణ మందులను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీదేవి మాట్లా డారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి హరిప్రసాద్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు ,ఎన్ఎస్ఎస్ యూనిట్ ఇన్‌ఛార్జి జయప్రకాష్,పి మల్లికార్జున్ రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆజాదీకా అమత మహోత్సవాలలో భాగంగా నా భూమి నా దేశం నేలతల్లికి నమస్కారం వీరులకు వందనం కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ షేక్ బీబీ జాన్, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారుమాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ఎన్ఆర్ఇజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ వంశీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

పజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథ రావుపేట పంచాయతీ సచివాలయంలో గురువారం నా భూమి నా దేశం నేల తల్లికి నమస్కారం కార్యక్రమం సర్పంచ్ గండూరి మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గండూరి మంజుల మాట్లాడారు. కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా, ఉప సర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, వైసిపి నేత గండూరి శ్రీనివాసులు,ఎంపీటీసీ సభ్యులు మద్దిబోయిన పద్మమ్మ, ఏకే సుందర్ రాజ్, వార్డు మెంబర్ బొంత సుధీర్, గ్రామస్తులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నా భూమి నా దేశం కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ పెంచలయ్య ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం పెనుబల్లి ఆర్‌బికె కార్యాలయం దగ్గర నుండి ప్రభుత్వ పాఠశాలవరకు ర్యాలీ సాగింది. ఆర్‌బికె దగ్గర మాతదేశ మట్టికి కతజ్ఞత తెలిపేందుకు శిలాఫలకాన్ని ఆవిష్కరిం చామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శి చలపతి రావు, విఆర్ఒ పార్థసారథి, సచివాలయం సిబ్బంది ఎన్ఆర్‌జిఎస్ వలంటీర్, తదితరులు పాల్గొన్నారు.


నామినేషన్ పత్రం అందజేస్తున్న నాయకులు

హోరా హోరీగా నామినేషన్లు

ప్రజాశక్తి-జలదంకి: మండలంలోని ఎల్ఆర్ అగ్రహారం పంచాయతీ సర్పంచ్ పదవి నామినేషన్లు గురువారం హోరాహోరీగా జరిగాయి. స్థానిక సర్పంచ్ పరుశు శంకరయ్య ఇటీవల మతి చెందగా ఈ పంచాయతీకి ఉప ఎన్నిక అనివార్యమైనది. దీనితో ఎన్నికల అధికారి ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈఈ ఏ సతీష్ బాబు నామినేషన్లను స్వీకరించారు. వైసిపి మద్దతు దారులుగా పరుసు వెంకమ్మ , పరుసు మౌలి శంకర్ ,మేక కిరణ్ , మేక సీనయ్య . అలాగే టిడిపి మద్దతుదారులుగా మంగలి తిరుమల , మంగళ చిన్నయ్యలు నామినేషన్లు వేశారు.స్థానిక పెద్దలు ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని విశ్వ ప్రయత్నాలు చేశారు. అయితే అధికార పార్టీలోనే రెండు గ్రూపులు మధ్య సయోధ్య కుదరకపోవడంతో ఇక్కడ ఎన్నిక అనివార్యమైనది. దీనితో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు కూడా తాము కూడా పోటీకి సై అంటూ రంగంలోకి దిగారు. దీనితో సర్పంచ్ ఉప ఎన్నిక నామినేషన్ ప్రక్రియ హోరా హోరీగా జరిగింది.

పలు వార్డులకు నామినేషన్లు:

మండలంలోని చిన్న క్రాక, వేములపాడు, కమ్మవారిపాలెం పంచాయతీ లలోని పలు వార్డులకు గురువారం నామినేషన్ ప్రక్రియ జరిగింది. వేములపాడు లోని ఏడవ వార్డుకు పొట్లూరి ఆది లక్ష్మమ్మ, కాకి పుల్లయ్యలు నామినేషన్లు వేశారు. నాలుగవ వార్డుకు పంది మాధవ, బోడి మండ్ల మాల్యాద్రి రెడ్డి లు గురువారం నామినేషన్లు వేశారు. సోమరుపాడు పంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డుకు ఏపూరి విజయ, పెనుమాల సుభాషిని నామినేషన్ దాఖలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

ఏకగ్రీవం అయినా వార్డులు:

మండలంలోని కమ్మవారిపాలెం ఒకటవ వార్డు నెంబర్ గా కర్ణం సుమలత ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. సుమలత భర్త హరీష్ ఒకటో వార్డు మెంబర్ కాగా ఆయన ఇటీవల మతి చెందారు. దీనితో ఈ వార్డుకు ఎన్నిక అనివార్యమైనది. అయితే గ్రామ సర్పంచ్ తమ్మినేని సతీష్ బాబు గ్రామస్తులతో సమ ఆలోచనలు నిర్వహించి ఇక్కడ ఎన్నిక ఏకగ్రీవం అయ్యేటట్లు కషి చేశారు. దీనితో ప్రజలు కూడా ఆయన అభిప్రాయానికి మద్దతు పలకడంతో ఇక్కడ ఎన్నిక ఏకగ్రీవం అయినది. అలాగే చిన్న క్రాక పంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డుకు ఒకటే నామినేషన్ రావడంతో సురే యానాది రెడ్డి కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు పేర్కొన్నారు.

తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: వలేటివారిపాలెం మండలం శాఖవరం గ్రామానికి చెందిన చెందిన దేపూరి మాలకొండయ్య చిరువ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మాలకొండయ్యకు తోపుడు బండిని ఉచితంగా అందజేశారు. మాలకొండయ్య, నాగేశ్వరరావుకు కతజ్ఞతలు తెలిపారు.

యాచకులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: డివిజన్ జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో స్కంధపురి సోమేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఉన్న యాచకులకు దాతల సహకా రంతో స్టీల్ ప్లేట్లు గురువారం పంపిణీ చేశారు. సేవాసమితి కార్యదర్శి శీలం వెంకటేష్, మైత్రేష్ పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

2025 నాటికి టిబి వ్యాధి కనుమరుగు

ప్రజాశక్తి-కోవూరు: దేశం, రాష్ట్రంలో టిబి వ్యాధిగ్రస్తులను పూర్తిగా నయం చేసి 2025 నాటికి ఆ వ్యాధిని పూర్తిస్థాయిలో పారదోలెందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పనిచేస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ సమంత అన్నారు. కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమెతోపాటు జిల్లా కుష్టి వ్యాధి, ఎయిడ్స్, టీబి నియంత్రణ అధికారి డాక్టర్ ఏ. అమర్ నాథ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబి వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం మెరుగైన నాణ్యమైన ఖరీదైన మందులను అందజేస్తున్న అన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు పతాకావిష్కరణ గావించారు ఉద్యమ పతాక గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 50 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా గత 50 సంవత్సరాలు సాధించిన అనేక ఘనవిజయాలను పలువురు ప్రస్తావించారు.కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి శివప్రసాదరావు, అధ్యక్షులు గంగాధర్, సీనియర్ నాయకులు వి. పెంచలయ్య , లక్కు కష్ణ ప్రసాద్, హెచ్ హరికష్ణ, ఆత్మకూరు, ఎస్ పేట, అనంతసాగరం, మర్రిపాడు మండలాల ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న దృశ్యం

మన్నవ సతీమణికి నివాళులు

ప్రజాశక్తి-కావలి: టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర సతీమణి మన్నవ విజయకుమారి ఉత్తర క్రియుల కార్యక్రమానికి గురువారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరై ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయనతో పాటు కావలి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు బొమ్మి సురేంద్ర,డి.వి. కష్ణారెడ్డి, రాజ్ కుమార్ చౌదరి, మంచాలప్రసాద్, జాగర్లమూడి రామారావు, గుత్తికొండ కిషోర్ బాబు, గొట్టిపాటి రాము, శ్రీదేవిచౌదరి, పాల్గొన్నారు.

భోజనం చేస్తున్న జెడ్‌పి చైర్మన్ అరుణమ్మ

పాఠశాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-బిట్రగుంట: జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల అభివద్ధికి తమ వంతు కషి చేస్తామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని మధ్యాహ్నం భోజనం పథకంలో విద్యార్థులకు వడ్డించి భోజనంను విద్యార్థులతో కలిసి తిన్నారు. .పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగు మందులను పిల్లలకు అందజేసి, పాఠశాలలో నూతనంగా వచ్చిన ఫర్నిచర్ ను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ సిపిఎం నేత కొండయ్యకు శాలువా కప్పి సన్మానించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట సుబ్బారావు, ఎం ఈఓ జయమ్మ, నరసింహారావు ,స్థానిక వైసిపి నేత మావిడాల గోవిందు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, ఎఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of the Senior Civil Judge Kandukur
A.S.No. 17 / 2021
Chennareddy Narasimham
and another - Appellants
Vs
Polineni Seshamma
and Others - Respondents
To,
Chennareddy Srinivasa Rao, S/o Late **Kondaiah,** R/o Gudluru Village and Mandal, SPSR Nellore District.
నోటీసు
పై నంబరు అప్పీల్‌లో మీరు కోర్టు నోటీసు తీసుకోని కారణంగా పై కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం పేపరులో ప్రచురణ చేయవలసినదిగా ఆర్డర్ వేసియున్నారు. మీకు అప్పీల్ నోటీసు నిమిత్తం **తే17-08-2023**దికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు పై కోర్టు ఎదుట **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
ఇట్లు
కె.విజయకుమారి
అడ్వకేట్, కందుకూరు,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: **9640306237**

నెల్లూరు నాల్గవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P.No. 73 / 2023
1. **షేక్.వహీదా**
2. **షేక్.దావూద్** - క్లయిమెంట్స్
Vs
1. **రాంకావర్ యాదవ్**
తదితరులు - రెస్పాండెంట్స్
To,
R2. **దేగా భాగ్యలక్ష్మి, భర్త పెంచల రెడ్డి,** 148, పంటవీధి, ఆత్మకూరు పట్టణం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
నోటీసు
పై నంబరు కేసు నందు క్లయిమెంట్స్ 2వ ప్రతివాదిపై క్లయిమ్ అప్లికేషన్ వేసియున్నారు. సదరు కేసు నందు 2వ రెస్పాండెంటు నోటీసు నిమిత్తమై కోర్టువారు కేసును **తే23-08-2023**దికి వాయిదా వేసియున్నారు. కావున ఆదినం **ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై 2వ ప్రతివాది తమ ఆక్షేపణలను తెలుపుకోవలసినది. అట్లు తప్పినయెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.
ఇట్లు
ఎన్.రూపకుమార్
న్యాయవాది, నెల్లూరు. సెల్: **98851 61350**